క్లుప్తంగా

రైతు సంక్షేమానికి పెద్ద పీట



శనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసి ఆర్బీకేల ద్వార ఎరువులు, విత్తనాల పంపిణీచేస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు ముర్తుజావలి అన్నారు. శనివారం మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామంలో ఏఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులకు రాయితీ శనగ విత్తనాలను ఎంపీపీ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి, చలపతి రెడ్డి, వెంకిరెడ్డి, సుధాకరప్ప, హేమనాథ్‌రెడ్డి, రామసుబ్బయ్య, ఎద్దులన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నారాయణస్వామికి నగదు అందజేస్తున్న దృశ్యం

ప్యాపిలి: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ప్రైవేట్‌గా అటెండర్ పనులు నిర్వహిస్తున్న నారాయణస్వామికి రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కల్లూరు రాజేశ్వర్ రెడ్డి శనివారం ఆర్థిక సాయం చేశారు. దాదాపు 20 ఏళ్లుగా అటెండర్‌గా పని చేస్తున్న నారాయణ స్వామి ఆరోగ్యం క్షీణించడంతో పాఠశాల పూర్వ విద్యార్థి అయిన కల్లూరు రాజేశ్వర్ రెడ్డి స్పందించి రూ. 10 వేలుఅందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, హెచ్‌ఎం పద్మాబాయి, పూర్వ విద్యార్థులు గండికోట రామాంజనేయులు, వెంకటేశ్వర్ రెడ్డి, వంకదారి నాగరాజు, మురళీ, దేవేంద్ర, నరసింహయ్య, పెద్దయ్య, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించండి



అధ్యాపకులతో మాట్లాడుతున్న సువర్చల

బేతంచెర్ల: విద్యార్థులకు చదువుతోపాటు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని నంద్యాల జిల్లా జీసీడీఓ సువర్చల సూచించారు. శనివారం మండలంలోని గోరుమానుకొండ ఏపీ మోడల్ స్కూల్‌ను జీసీడీఓ తనిఖీ చేశారు. మోడల్ స్కూల్ హాస్టల్ పరిసరాలు, వంట గదులను, మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలు రాసే విధానంపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగుల నాగరాజు పాల్గొన్నారు.

శ్రీ మద్దిలేటయ్యకు ప్రత్యేక పూజలు



బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం శివారులో వెలసిన శ్రీలక్ష్మీ గణమద్దిలేటి నరసింహస్వామికి భాద్రపద మాస శనివారం పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వేకువ జాము నుండే ఆలయ పుష్కరిణిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివార్లకు అభిషేకం, కుంకుమార్చన, వరపూజ, ఆకుపూజ నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం తరలివచ్చిన భక్తుల వివిధ సేవల ద్వారా రూ.1,99,915 ఆదాయం వచ్చినట్లు ఈఓ పాండు రంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు.

వలంటీర్లకు స్కానర్ల పంపిణీ



వలంటీర్లకు స్కానర్లు అందజేస్తున్న సూర్యనారాయణరెడ్డి

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని 1వ గ్రామ సచివాలయ వలంటీర్లకు శనివారం స్కానర్లు పంపిణీ చేశారు. ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ విశిష్ట సేవలందిస్తున్న వలంటీర్లకు ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి ఆర్థిక సహకారంతో ఏడుగురికి బయోమెట్రిక్ పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో ఈఓ గోపీనాథ్, పంచాయతీ కార్యదర్శి హరి, డిజిటల్ అసిస్టెంట్ సురేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్: మండలంలోని చిన్న మల్కాపురం గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కింద 11కేవీ పనులు జరుగుతున్నందున ఆదివారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంటు ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

- మారుమూల పల్లెలకు మెరుగైన వైద్య సేవలు
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లెరూరల్ : ప్రజారోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిసూత అనేక పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో గ్రామ సచివాలయం-3 సంబంధించి శనివారం ఎంపీడీఓ శివ రామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వైద్య శిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. హెల్ప్ డెస్క్, కేషీట్ కౌంటర్లను పరిశీలించారు. వైద్య పరీక్షలు, మందుల పంపిణీ తీరుపై ఎమ్మెల్యే రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మారుమూల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ పరిధిని పెంచడంతోపాటు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చారన్నారు. ఆరోగ్య సమస్యలతో ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవానలి సూచించారు. పలుకూరు, టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు లక్ష్మీ,సోహెల్‌బాబు, గైనకాలజీస్టులు డాక్టర్ శైలజ, కళ్యాణి, పిడియాట్రిక్ వైద్యులు డాక్టర్ మనోహర్‌రెడ్డి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్, గుండె, కీళ్లు, కంటి తదితర సాధారణ జబ్బులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, వార్డు సభ్యులు సురేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, ఎంఈఓ స్వరూప, ఈఓ ఖలీల్, ఇన్‌చార్జ్ ఈఓఆర్‌డీ గురుప్రసాద్, ఎంపీహెచ్‌ఈఓ సుబ్బరాయుడు, సూపర్‌వైజర్ సరళ గంగ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యసేవలు

- మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

డోన్ రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇళ్ల వద్దకే వైద్య సేవలు అందుతున్నాయని, ఆ ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని యు.కొత్తపల్లి గ్రామంలో శనివారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వైద్యనిపుణులు 375 మందికి వివిధ



కార్యక్రమంలో మాట్లాడుతున్న మీట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీరాములు

వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన శ్రీరాములు, రేగటి రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీజనల్ వ్యాధులు సైతం సోకకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్న ఘనత జగనన్నకే దక్కుతుందని, ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, సర్పంచ్ శ్రీవిద్య, ఎంపీటీసీ జానకిరాముడు, కోఆప్షన్ సభ్యుడు హుసేన్, డాక్టర్లు రాంభూపాల్, శ్రీకాంత్, నిఖిల్, స్థానిక నాయకులు బద్రి, హుసేన్, హనుమంతు, మహేష్, మిన్నెల తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



బేతంచెర్ల గోర్లగుట్ట గ్రామంలో కంటి అద్దాలు పంపిణీ చేసిన దృశ్యం

బేతంచెర్ల: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు ముర్తుజావలి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని గోర్లగుట్టలో సర్పంచ్ మాదక్క, ఉప సర్పంచ్ సుధాకరప్ప, ఇన్ చార్జ్ ఎంపీడీఓ దస్తగిరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను ఎంపీపీ ప్రారంభించారు. వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల నాయకులు బాబుల్ రెడ్డి, నాగరాజు, చలపతి రెడ్డి, వెంకిరెడ్డి, హేమనాథ్‌రెడ్డి, మద్దయ్య, ఎద్దులన్న, రామసుబ్బయ్య, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్యాపిలి: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రభుత్వం పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోందని తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఈఓఆర్డీ బాలకృష్ణుడు అన్నారు. మండల పరిధిలోని బోంచెర్వుపల్లిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కంబగిరి స్వామి ముఖ్య అతిథిగా హాజరైన హెల్త్ క్యాంప్‌లో వైద్యాధికారులు నుస్రత్ ఉ జోహర, ఇంతియాజ్ ఖాన్, రమ్యశిల్ప, సుదర్శన్ రావు, సహృదయ్ తదితరులు 420 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా



రోగిని పరీక్షిస్తున్న డాక్టర్

మందులు పంపిణీ చేశారు. 11 మందిని కర్నూలు, డోన్ తదితర ఆసుపత్రులకు సిఫారసు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష...ప్రజారోగ్యానికి రక్ష

- జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



మందులు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తుందని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చెప్పారు. మండల పరిధిలోని కమ్మవారిపల్లె గ్రామ సచివాలయం పరిధిలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీ చైర్మన్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, మందుల పంపిణీపై ఆరా తీశారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగానికి ప్రాధాన్యతనిస్తుందని, ప్రతి కుటుంబాన్ని జల్లెడపట్టి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని వైద్య సేవలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రక్త పరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ అందజేస్తున్న హెల్త్ క్యాంప్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమ్మవారిపల్లె, పెద్దవెంతుర్ల, లక్ష్మంపల్లె,కోటపాడు గ్రామాలకు చెందిన 520 మందికి నలుగురు స్పెషలిస్టు వైద్యులు వివిధ రకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య, ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

డాక్టర్లు బాగా చూస్తున్నారు..



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో డాక్టర్లు పేషెంట్స్‌ను బాగా పరీక్షిస్తున్నారు. నాకు అలర్జీ, బీపీ, గ్యాస్ ఉంది. వైద్యులు పరీక్షించి మందులను ఉచితంగా ఇచ్చారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పేదలకు ఎంతో మేలు. ఈ పథకం అమలుకు శ్రీకారంచుట్టిన జగనన్ననే మళ్లీ అధికారంలోకి వచ్చి పాలన కొనసాగించాలి.

– మౌలాలమ్మ, గోపాల్‌నగర్, బనగానపల్లె

మోకాళ్ల నొప్పికి చికిత్స చేశారు



కొద్ది రోజుల నుంచి మోకాళ్ల నొప్పితో ఇబ్బంది పడుతున్నా. ఎక్కడికి వెళ్లాలో అర్థమ్వక సతమతమవుతున్నా. ఇంతలో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్లు ఓపిగ్గా పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు కూడా ఇచ్చారు. చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి వైద్య శిబిరాలు అప్పుడప్పుడు నిర్వహిస్తే బాగుంటుంది.

– జయలక్షుమ్మ, కమ్మవారిపల్లె

ఊరికి ఆసుపత్రి వచ్చినట్టుంది



దగ్గు, ఆయాసంతో అవస్థపడుతున్న సమయంలో వైద్య శిబిరం ఏర్పాటుతో ఊర్లోకి ఆసుపత్రి వచ్చినట్లయింది. డాక్టర్లు పరీక్షలు బాగా చేశారు. ఇంతకు ముందు ఎవ్వరూ ఇలా చేయలేదు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే జేబులు ఖాళీ అవుతాయి. ఇక్కడ ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతోపాటు మందులు కూడా ఇచ్చారు.

– రంగయ్య

పేదలకు అండగా నిలిచారు



నేను బీపీ, షుగర్, కంటి జబ్బులతో ఇబ్బంది పడుతున్నా. హెల్త్ క్యాంప్‌లో డాక్టర్లు పరీక్షించి ఉచితంగా మందులు కూడా ఇచ్చారు. అదేవిధంగా ఉచితంగా కంటి అద్దాలు ఇచ్చారు. గ్రామంలోనే వైద్య సేవలు అందించి పేదలకు అండగా నిలుస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– సుబ్బులక్షమ్మ, గోర్లగుట్ట గ్రామం, బేతంచెర్ల

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న దృశ్యం

డోన్ : స్థానిక ఎన్‌జీఓస్ కార్యాలయంలో శనివారం ఇటీవల మృతిచెందిన ఫోటోగ్రాఫర్ రామన్న కుటుంబానికి డోన్ వీడియో, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆర్థిక సాయం చేశారు. సభ్యులు సేకరించిన రూ.34వేలను అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నాగభూషణంరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఫొటో యూనియన్ అధ్యక్షుడు శాంతి రాజు, ఉపాధ్యక్షుడు యుగంధర్‌నాథ్ రెడ్డి, కార్యదర్శి రవి, కోశాధికారి హరీష్, జాయింట్ సెక్రటరీ జయరాం, ఫొటోగ్రాఫర్లు జ్యోతి శ్రీను, జహీర్, భాస్కర్, రాము, భాను, రమణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి



మాట్లాడుతున్న ఏపీఎం కృష్ణమూర్తి

ప్యాపిలి: మండలంలోని గ్రామైక్య సంఘాలు తమ గ్రామాల అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏపీఎం కృష్ణమూర్తి సూచించారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై గ్రామైక్య సంఘాల బుక్ కీపర్లు, మండల మహిళా సమాఖ్య లీడర్లకు ఆయన అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామైక్య సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా, యోజన బీమా కలిగి ఉండాలన్నారు.

శిశువు మృతదేహానికి అంత్యక్రియలు

డోన్ : స్థానిక నంద్యాల రైల్వేట్రాక్ ప్రక్కన శుక్రవారం గుర్తించిన నవజాత మృతశిశువు మృతదేహానికి ద్రోణాచలం సేవాసమితి సభ్యులు, ఐసీడీఎస్ అధికారులు, పోలీసులు శనివారం అంత్యక్రియలు చేశారు. సంఘటన స్థలం నుంచి మృత శిశువును ప్రభుత్వాసుపత్రికి తరలించిన ద్రోణాచలం సేవాసమితి సభ్యులు, ఐసీడీఎస్ సిబ్బంది పోస్టుమార్టం అనంతరం హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు గురుస్వామి, షేర్షా, బాబా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుగుణమ్మ, హెడ్‌కానిస్టేబుల్ ఓబులేసు, హోంగార్డు భాస్కర్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

అవుకు: మండల పరిధిలోని సంగపట్నం గ్రామ పరిసరాల్లో పేకాటాడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసామని ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన నరాల రాజు, మంగలి కంబయ్య, మాబు, తోట రాముడు, షరీఫ్, దూదేకుల దస్తగిరి పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఆరుగురిని అదుపులోకి తీసుకొని, రూ.6,680లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఏఎస్ఐ చెప్పారు.

రక్త దానం

డోన్ టౌన్ : డెంగ్యూ సమస్యతో చికిత్స పొందుతున్న బాలిక పావనికి అరుదైన ఏబీ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో స్ఫూర్తి సభ్యులు డోన్ పట్టణానికి చెందిన తాపలకొత్తూరు వెంకటేశ్వరరెడ్డి స్పందించాడు. కర్నూలులోని గౌరీగోపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పావనికి రక్తం అవసరం అయ్యింది. ఈ అరుదైన గ్రూపు దాత కోసం ఎదురు చూస్తుండగా స్పందించిన వెంకటేశ్వరరెడ్డి శనివారం కర్నూలుకు వెళ్లి రక్త దానం చేశాడు. దీంతో వెంకటేశ్వరరెడ్డికి పావనితోపాటు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాలన తీరును వివరించాలి

- నాలుగున్నరేళ్లలో ప్రజలకు జరిగిన మేలును, అభివృద్ధిని తెలుపాలి
- ప్రజల వద్దకే సాగుతున్న పాలనను విశదీకరించాలి
- వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వేదికపై జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, చల్లా కుటుంబ సభ్యులు

అవుకు: ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతు పాపిరెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు జరుగుతున్న మేలును టీడీపీ నాయకులు ఓర్వలేక పచ్చమీడియా సహకారంతో దుష్ప్రచారం చేస్తున్నారని, వీరి కుట్రలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గృహసారథులు, కన్వీనర్లు, కార్యకర్తలు తిపికొట్టాలని పిలుపునిచ్చారు. అవుకు పట్టణంలోని సాయిబాబా ఆలయ సమీపానున్న గాయత్రి రైస్ మిల్‌లో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని తనయుడు కాటసాని ఓబులరెడ్డి, ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు సొసైటీ అధ్యక్షుడు చల్లా విజయభాస్కర్ రెడ్డి, చల్లా రఘునాథ్ రెడ్డి, కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా కోనాపురం మెట్ట నుంచి గాయత్రి రైస్ మిల్ వరకు యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే కాటసాని ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని, కుల మతాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేశామన్నారు. సాంకేతిక సమస్యల మూలంగా అక్కడక్కడ అర్హత ఉండికూడా సంక్షేమ పథకాలు అందని పేదలను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించి మరీ న్యాయం చేశామన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అంకితభావంతో పాటుపడుతున్నప్పటికీ...టీడీపీ కుట్రలు పన్నుతోందని, అబద్ధాల కథనాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు పచ్చమీయా కుట్రరాతలకు పాల్పడుతోందని విమర్శించారు. టీడీపీ నాయకులు, పచ్చమీడియా కుతంత్రాలను తిప్పికొట్టేలా వైఎస్సార్‌సీపీ శ్రేణులు పోరాడాలని, నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి వర్తించిన లబ్ధి వివరాలు స్పష్టంగా ఉన్నాయని, అయితే ఈ మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన సాగిస్తున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మా తండ్రి దివంగత నేత చల్లా రామక్రిష్ణారెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని, వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా తమవంతు కృషి చేస్తామన్నారు. అవుకు మండలంలో ఆయకట్టు రోడ్లు, పంట కాల్వలతోపాటు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా చల్లా కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, సర్పంచ్ మందా గుర్రమ్మ, ముక్కమళ్ల పుల్లారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, నాయకులు మొట్ల రామిరెడ్డి, అయ్యపు రెడ్డి, చల్లా విక్రాంత్ రెడ్డి, జూనూతల భాస్కర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామన్న, మద్దిలేటి గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, సాయినాథ్ రెడ్డి, చనుగండ్ల రామిరెడ్డి, పార్థ, పేరం వెంకట సుబ్బారెడ్డి, చిన్న కంబగిరిస్వామి, మేకల వెంకటేశ్వరరెడ్డి, మూరబోయిన మనోహర్, కాట్రెడ్డి రామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

బీసీ.. ఉనికిని కాపాడుకునేందుకు రెచ్చగొట్టొద్దు!

మాజీ టీడీపీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి... పార్టీ, తన ఉనికిని కాపాడుకునేందుకు.... అనవసర విషయాలు... ముగిసిపోయిన ఫ్యాక్షన్ నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ రెచ్చగొట్టే మాటలు చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే కాటసాని హెచ్చరించారు. కాటసాని, చల్లా, బిజ్జం కుటుంబాలు ఫ్యాక్షన్‌లో నలిగాయని, ప్రస్తుతం ఎంతో ప్రశాంత జీవనం సాగిస్తున్నాయని, ఈ విషయం అందరికీ తెలుసన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలు మూడు కుటుంబాలు ఎప్పుడో మరిచిపోయామని, నీవు మాత్రం ఉద్దేశపూర్వకంగా నీ పబ్బం గడుపుకునేందుకు అసంబద్ధంగా ప్రస్తావిస్తూ రెచ్చగొట్టడడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. మీ అధినేత చంద్రబాబు కూడా తనను ఎవ్వరూ ఏమీ చేయలేరని ప్రగల్బాలు పలికారన్నారు. మీ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాపై 16 కేసులు పెట్టాడు..... నీవు(సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) నాపై కేసులు పెట్టి ఏమి చేయగలవని ప్రగల్భాలు పలికారని గుర్తు చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి... చేసిన తప్పులకు నేడు జైలులో ఊసలు లెక్క బెడుతున్న విషయాన్ని మర్చిపోవద్దు బీసీ... అని కాటసాని హెచ్చరించారు.

సంక్షిప్తం

శ్రీరామ శౌర్య జాగరణ యాత్రకు ఘన స్వాగతం

బేతంచెర్ల: మండలంలోని బుగ్గానిపల్లె, సిమెంట్ నగర్ గ్రామంలో శ్రీరామ శౌర్య జాగరణ యాత్రకు శనివారం ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఉప సర్పంచ్ మమత, గ్రామస్తులు సత్యం, రామాంజి, నాగరాజు, రాఘవ రాజు, మహిళలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో హిందూ సోదరులు బుగ్గన చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, నాగమోహన్, జయరామిరెడ్డి, రవి శంకర్, శ్రీను పాల్గొన్నారు.

పరామర్శ

బనగానపల్లెరూరల్ : రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలైన వైఎస్సార్‌సీపీ నాయకుడు రామసుబ్బారెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి శనివారం పరామర్శించారు. పట్టణంలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న రామసుబ్బారెడ్డిని పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కాటసాని పుల్లారెడ్డి, వడ్డె వెంకటేష్, హుస్సేనాపురం చంద్‌బాషా, షబ్బీర్ ఉన్నారు.

11న సర్వసభ్య సమావేశం

డోన్ రూరల్ : పట్టణంలోని గెస్ట్ హౌస్ భవనంలో ఈనెల11వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు అందరూ తప్పక హాజరు కావాలని సూచించారు.

సర్వర్ సమస్యతో ఇబ్బందులు

కొలిమిగుండ్ల: ఎండీయూ వాహనాల ద్వారా ఇంటికి రేషన్ అందించే సమయంలో సర్వర్ సమస్యతో పంపిణీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆపరేటర్లు వాపోయారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం చేరుకొని తహసీల్దార్ డోనీ ఆల్‌ఫ్రెడ్‌కు వినతి పత్రం అందజేశారు. బియ్యం, చక్కెరకు వేర్వేరుగా వేలిముద్ర వేయాల్సి రావడంతో మరింత సమస్య ఎదురవుతుందన్నారు. సర్వర్ సమస్య పరిష్కరించి పంపిణీ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

రైతుల పక్షపాతి సీఎం వైఎస్ జగన్



రైతులకు సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లెరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో అన్నదాత ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతు పక్షపాతిగా నిలిచారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కైప గ్రామం రైతు భరోసా కేంద్రంలో శనివారం సబ్సిడీపై శనగ, జొన్న విత్తనాలను ఎమ్మెల్యే రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడారు. సాగుకు పెట్టుబడి సాయం నుంచి దిగుబడులు అమ్ముకునేంత వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న లక్ష్మమ్మ, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, గంగినేని ప్రతాప్ యాదవ్, రమణారెడ్డి, వితలాపురం గాలివిరారెడ్డి, కర్నూలురెడ్డి, సుబ్బరామయ్య, అప్పలాపురం చంద్రశేఖర్‌రెడ్డి,హరీష్‌రెడ్డి సచివాలయ ఉద్యోగులు రైతులు పాల్గొన్నారు.